క్లుప్తంగా

కన్నాపురం ఫారెస్ట్ రేంజర్‌గా శివరామకృష్ణ


ఫారెస్ట్ రేంజర్ శివరామకృష్ణ

కొయ్యలగూడెం: కన్నాపురం ఫారెస్ట్ రేంజర్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించినట్లు ఎ.శివరామకృష్ణ గురువారం పేర్కొన్నారు. ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో అల్లూరి జిల్లా నెల్లిపాక రేంజ్, సీఆర్‌డీఏ పరిధిలో అటవీశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. కన్నాపురం రేంజ్ పరిధిలో 1.20 కోట్ల అడవి జాతి మొక్కలను నర్సరీ కేంద్రాల ద్వారా పెంచుతున్నట్లు తెలిపారు. సెక్షన్ ఆఫీసర్లకు నర్సరీ కేంద్రాల బాధ్యతలను అప్పగించామని పేర్కొన్నారు.

అక్రమ కలప ట్రాక్టర్ల పట్టివేత


కన్నాపురం అటవీ రేంజ్ కార్యాలయంలో సీజ్ చేయబడిన కలప ట్రాక్టర్లు

కొయ్యలగూడెం: అక్రమంగా కలపను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు రేంజర్ ఎ.శివరామకృష్ణ గురువారం పేర్కొన్నారు. కన్నాపురం రేంజ్ పరిధిలోని కుంకాల, కొవ్వాడ పరిధిలో కలప ట్రాక్టర్లు ఏవిధమైన అనుమతులు లేకుండా తరలిస్తున్నారన్నారు. ఈ కలప మారుజాతికి చెందినదని దీనిని వర్జీనియా బేరన్ క్యూరింగ్‌కు ఉపయోగిస్తారన్నారు. వర్జీనియా బేరన్ కోసం కలప తరలింపుపై సిబ్బందితో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందన్నారు.

రైతులకు పథకాలపై అవగాహన తప్పనిసరి


సమావేశంలో మాట్లాడుతున్న కొత్త ప్రకాష్‌బాబు

టి.నరసాపురం: వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై రైతులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని మాజీ ఎంపీపీ కొత్త ప్రకాష్‌బాబు అన్నారు. బొర్రంపాలెంలో గురువారం పామాయిల్ ఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పంటల సాగు, అమ్మకాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు రత్నం, మొరవనేని అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కల్లాల పరిశీలన


ధాన్యం కల్లాలను పరిశీలిస్తున్న వ్యవసాయ సహాయ సంచాలకులు బుజ్జిబాబు

కుక్కునూరు: మండలంలో వరి పంట కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఒకపక్క కోసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునే పనిలో రైతులు ఉన్నారు. తుఫాను ప్రభావంతో వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేసే నిమిత్తం కుక్కునూరు మండల ప్రత్యేక అధికారి, కేఆర్ పురం వ్యవసాయ సహాయ సంచాలకులు పీజీ బుజ్జిబాబు, కుక్కునూరు తహసీల్దార్ కె.రమేష్ బాబు, ఏవో ఆర్.బాలాజీలతో కలిసి మండలంలోని కోతలు పూర్తయి ఆరబోసిన ధాన్యం కల్లాలను పరిశీలించారు. మండలంలో నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలు శ్రీధర వేలేరు, తొండిపాక, చీరవల్లి, కుక్కునూరులలో ఏర్పాటు చేశామన్నారు.

విద్యుత్తు చార్జీలపై ఆందోళన


ఆందోళన నిర్వహిస్తున్న సీపీఎం శ్రేణులు

కొయ్యలగూడెం: పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, ఆదానీ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలంటూ సీపీఎం శ్రేణులు గురువారం మెయిన్ సెంటర్‌లో ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విద్యుత్తు బిల్లుల దహన కార్యక్రమం చేపట్టారు. సీపీఎం మండల కన్వీనర్ శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై కోట్ల రూపాయల భారం మోపిందన్నారు. కార్యక్రమంలో ఎస్.శివకుమార్, సీహెచ్ మరిడియ, కె.సీతారాముడు, సీహెచ్ సత్యనారాయణ, ఎ.నాగరాజు, ఏనాని వీర్రాజు, దుర్గారావు, సుబ్రహ్మణ్యం, రమేష్, పాండు, నాగు తదితరులు పాల్గొన్నారు.

ఆ మలుపు.. ప్రమాదాలకు పిలుపు

- భయపడుతున్న ప్రయాణికులు, వాహనదారులు
- పట్టించుకోని అధికారులు


ధర్మాజీగూడెంలో ప్రమాదకరంగా ఉన్న మలుపు


మలుపులోనే రహదారిపై ఏర్పడిన గుంతలు

లింగపాలెం: ధర్మాజీగూడెం నుంచి ఏలూరు వైపు వెళ్లే శివాలయం సమీపంలో (యూ) ఆకారంలో ఉన్న మలుపు ప్రయాణికులకు, వాహనదారులకు శాపంగా మారింది. చింతలపూడి-ఏలూరు వెళ్లే ప్రధాన రహదారైన ధర్మాజీగూడెంలో ప్రమాదకరంగా ఉన్న ఈ మలుపు వద్ద నిత్యం ఏదో సమయంలో చిన్న ప్రమాదమయినా జరుగుతూనే ఉంది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవటం పట్ల ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మలుపు వద్ద ఇటీవల ఒక కారు మరో బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న డ్రైనేజీలోకి దూసుకుపోయాయి. ఈ మేరకు బస్సులో ఉన్న 30 మంది ప్రయాణికులకు పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. బస్సు ఒరిగి ఆగిపోవటంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇవి కాక మరెన్నో ద్విచక్ర వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. అనేక మంది ప్రయాణికులు గాయాల పాలయ్యారు. ఇలా అనుక్షణం ఈ యూ ఆకారపు మలుపు వద్ద తరుచూ ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. గతంలో అటూ, ఇటూ స్పీడ్ బ్రేకర్లు ఉండేవి నేడు అవి కూడా లేకపోవడంతో ఇక్కడ వేగంగా వస్తున్న వాహనాలు అదుపు తప్పి పక్కనే ఉన్న డ్రైనేజీలోకి దూసుకుపోతున్నాయి. దీంతో తరుచూ పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి

అధికారులు చర్యలు తీసుకోవాలి



ధర్మాజీగూడెం శివాలయం వద్ద యూ ఆకారపు మలుపు వద్ద వాహనాలు ప్రమాదాలకు గురి కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. మలుపు వద్ద క్షణం క్షణం భయంగా ఉంది. ఇక్కడ కనీసం స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. వాహనదారులు ఈ ప్రాంతానికి వచ్చే సరికి భయపడుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదాలను అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలి.

–వెదురుపాక నాగేశ్వరరావు, ధర్మాజీగూడెం

ఎక్సైజ్ అధికారుల దాడులు


నిందితుడితో ఎక్సైజ్ పోలీసులు

చింతలపూడి: ఎక్సైజ్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. తశార్లపల్లిలో సారా స్థావరాలపై నిర్వహించిన ఈ దాడుల్లో ఇస్లావతు కొండను అరెస్టు చేసి అతని వద్ద నుంచి పది లీటర్ల సారా, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ పి.అశోక్ తెలిపారు. దాడుల్లో ఎస్సై అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

పోలవరం రూరల్: మండలంలోని ముత్యాలరావు పేటలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. గ్రామ సమీపంలోని బొలుసుకొండ వాగుకు ఆనుకుని ఉన్న కొండపై సారా తయారీకి ఉపయోగించే 400 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐ కె.వీరబ్రహ్మం, సిబ్బంది పాల్గొన్నారు

సారా పట్టివేత

కుక్కునూరు: మండలంలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ శ్రీనుబాబు మాట్లాడుతూ మూడు లీటర్ల సారా స్వాధీనం చేసుకుని మహిళను అరెస్టు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సైలు జి.వెంకటలక్ష్మి, ఎస్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు


బొద్దు వెంకటేశ్వరరావు


చిలుకూరి జ్ఞానారెడ్డి

చింతలపూడి: వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల నియామకాల్లో చింతలపూడికి చెందిన ఇద్దరు వైఎస్సార్‌సీపీ నాయకులను పదవులు వరించాయి. చింతలపూడికి చెందిన బొద్దు వెంకటేశ్వరరావుకు వైఎస్సార్‌సీపీ మున్సిపల్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులు కాగా, చిలుకూరి జ్ఞానారెడ్డి వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు.

బుట్టాయగూడెం: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో వైఎస్సార్‌సీపీ జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడిగా తెల్లం సింహాచలం, వలంటీర్ స్వింగ్ అధ్యక్షుడిగా మైగాపుల దుర్గాప్రసాద్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా చిక్కాల దుర్గాప్రసాద్‌ను నియమించారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

ముగ్గురి నియామకం


కేసరి సరితారెడ్డి


కేవీఎస్ రామకృష్ణ


సాయిల స్వాతి

కామవరపుకోట: మండలంలో జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులుగా ముగ్గురు ఎన్నికయ్యారు. గురువారం వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఏలూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా జలపవారిగూడెం గ్రామానికి చెందిన కేసరి సరితారెడ్డి, గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా కామవరపుకోటకు చెందిన కేవీఎస్ రామకృష్ణ, అంగన్‌వాడీ విభాగం జిల్లా అధ్యక్షురాలిగా ఉప్పలపాడుకు చెందిన సాయిల స్వాతి నియమితులయ్యారు.

రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా వాసిరెడ్డి మధు


వాసిరెడ్డి మధు

టి.నరసాపురం: వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా వాసిరెడ్డి మధును పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. గురువారం నియామక ఉత్తర్వులు అందినట్లు మధు తెలిపారు. గతంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా పని చేసిన మధుకు మరోసారి పార్టీ ఈ అవకాశం కల్పించింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా పార్టీ అధ్యక్షులు డీఎన్ఆర్‌కు, పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకు, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పార్టీ ఇన్‌చార్జిలకు, వైఎస్సార్‌సీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం: మైసన్నగూడెం విద్యుత్ లైన్ మరమ్మతుల నిమిత్తం ఈ నెల 20వ తేదీ మైసన్నగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ పీఆర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

కొయ్యలగూడెం: ఈ నెల 20వ తేదీన పీహెచ్‌సీలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నేత్ర వైద్య నిపుణులు చక్రవర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోగులు ఆధార్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డులతో శిబిరానికి హాజరు కావాలని సూచించారు. శిబిరంలో గుర్తించే రోగులకు ఉచితంగా కంటి ఆపరేషన్ నిడదవోలు తీసుకెళ్లి నిర్వహిస్తామన్నారు. ఉదయం తొమ్మిది నుంచి పన్నెండు గంటల వరకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

ఘనంగా బాబా ఆలయ వార్షికోత్సవం

జంగారెడ్డిగూడెం: ఎంబీ సోషల్ క్లబ్ ఆవరణలో వేంచేసియున్న శ్రీ షిర్డీసాయిబాబా ఆలయంలో మందిర వింషతిహి (20వ) వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 24 నుంచి 26 వరకు నిర్వహిస్తారన్నారు. మూడు రోజులు నిత్య పూజా కై ంకర్యాలు నిర్వహిస్తారన్నారు. ఇతర వివరాలకు 9440829294, 9885409933, 912304657, నెంబర్లలో సంప్రదించాలన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న సంఘ నాయకులు

జంగారెడ్డిగూడెం: నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా రాజ్యసభలో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఎం నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని ఎస్సీ పేటలో అంబేడ్కర్ విగ్రహం వద్ద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రమంత్రి అమిత్ షా అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ తక్షణమే అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంజీవరత్నం, బొద్దు రాంబాబు, ఎస్‌కే మాబు సుభాని, వంగా గోపి, బొద్దు యశ్వంత్ , పి.మణి తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుతో మంచి భవిష్యత్


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న పీర్ అహ్మద్‌ఖాన్

జంగారెడ్డిగూడెం: ఇంధన పొదుపుతో మంచి భవిష్యత్తును సాధించొచ్చని విద్యుత్ ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంధన పొదుపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందనాన్ని పొదుపు చేయడం ద్వారా భావి తరాలకు మంచి భవిష్యత్‌ను ఇవ్వొచ్చని తెలిపారు. ఇంధన వనరుల పరిరక్షణ బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. ప్రజల్లో ఇంధన పొదుపుపై అవగాహన కలిగించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈలు యు.సుబ్బారావు, బీవీ రాంబాబు నాయక్, ప్రిన్సిపాల్ ఎన్.ప్రసాదబాబు, విద్యుత్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా


దిప్పకాయలపాడు సమీపంలో మట్టిని లోడింగ్ చేస్తున్న జేసీబీ.

కొయ్యలగూడెం: ఇసుక డంప్ యార్డులు చూశాం కానీ ఇప్పుడు మట్టి డంప్ యార్డులను కూడా ప్రజలు చూస్తూ విస్తుపోతున్నారు. దిప్పకాయలపాడు, గొల్లగూడెం, మంగపతిదేవిపేట గ్రామ శివారు ప్రాంతాలు నిలిచాయి. గత రెండు రోజుల నుంచి చెరువులు, కాలువ గట్ల వెంట ఉన్న మట్టిని అర్ధరాత్రి వేళల్లో జేసీబీలను ఏర్పాటు చేసి గ్రామాల శివారు ప్రాంతాల్లో లారీల ట్రక్కుల ద్వారా భారీగా మట్టిని డంపింగ్ చేశారు. పగల వేళ దర్జాగా ట్రక్కులు ఏర్పాటు చేసుకొని జేసీబీలతో మట్టి ఎగుమతి చేస్తూ అక్రమార్కులు దందాకు తెరలేపారు. మట్టి అక్రమ రవాణాపై గ్రామస్తులు ఫిర్యాదులు చేసినా ప్రయోజనం లేకపోవడంతో యథేచ్ఛగా మట్టి రవాణా కొనసాగుతోంది. దీనిపై తహసీల్దార్ కె.చెల్లన్న దొర, ఆర్‌ఐ మణి దివ్య దృష్టికి ఫిర్యాదులు వెళ్లడంతో సిబ్బందిని పంపించి దర్యాప్తు ప్రారంభించారు.

వృద్ధురాలికి నిత్యావసరాల అందజేత

జంగారెడ్డిగూడెం: స్థానిక డాంగే నగర్ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దీనస్థితిలో ఉన్న వృద్ధురాలికి నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం గురువారం అందజేశారు. సంఘ గౌరవ అధ్యక్షుడు నేలపోలు ప్రభాకరావు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం శ్రీనివాసపురం రోడ్డు మార్జిన్‌లో గుడారంలో నివసిస్తున్న వృద్ధురాలి దీనస్థితిని గుర్తించిన సంఘ వ్యవస్థాపకులు అమృతల రంగ విజ్ఞప్తి మేరకు దాతల సహకారంతో నిత్యావసరాలతో పాటు నెల రోజులకు సరిపడా బియ్యం అందజేశారు. డాంగే నగర్ అంబేడ్కర్ యువజన సంఘం చేపడుతున్న సేవలకు సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు


మహిళా వ్యాపారికి నోటీసు అందిస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్

ద్వారకాతిరుమల: పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువులు, క్యారీ బ్యాగ్‌లను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పంచాయతీ అధికారులు క్షేత్రంలోని వ్యాపారులను గురువారం హెచ్చరించారు. ఈ సందర్భంగా వ్యాపారులకు కార్యదర్శి జీటీ శ్రీనివాస్, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు లక్ష్మీ సుజన, మల్లీశ్వరిలు నోటీసులు జారీ చేశారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు. సింగిల్ యూజ్ వస్తువులైన ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, క్యారీ బ్యాగులు వంటి వాటి వినియోగించడం వలన కలిగే అనర్ధాలను వ్యాపారులకు వివరించారు. ముఖ్యంగా పర్యాటక కేంద్రమైన ద్వారకాతిరుమల క్షేత్రంలో ప్లాస్టిక్ నిర్మూలనకు వ్యాపారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నరేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

సత్తిపండు సేవలు చిరస్మరణీయం

ఘన నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నేతలు


అంబులెన్స్ నిర్వహణను మానవత సంస్థకు అప్పగిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: పట్టణానికి తల్లాడి సత్తిపండు అందించిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. దివంగత వైఎస్సార్‌సీపీ నేత, మాజీ సర్పంచ్ తల్లాడి సత్తిపండు వర్ధంతిని గురువారం జంగారెడ్డిగూడెం ఎంబీ సోషల్ క్లబ్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో సత్తిపండు కుమార్తె గీతానారాయణ్ రూ.20 లక్షల విలువ చేసే అంబులెన్స్‌ను సమకూర్చారు. ఈ సందర్భంగా గీతా నారాయణ్ మాట్లాడుతూ తన తండ్రి నిర్వహించిన సేవా కార్యక్రమాలు కొనసాగింపులో భాగంగా అంబులెన్స్ సమకూర్చామన్నారు. గౌడ కమ్యూనిటీ హాల్ వద్ద, ఏలూరు రోడ్‌లో డివైడర్ మధ్య ఉన్న సత్తిపండు విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో అన్నసమారాధన నిర్వహించారు. స్థానిక హైస్కూల్‌లో గత ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 580 మార్కులతో ప్రథమ స్థానం సాధించిన చింతపల్లి ప్రశాంత్‌కు రూ.9 వేలు, 578 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన కుంద మోహన్‌సతీష్‌కు రూ.6వేలు, 574 మార్కులతో తృతీయ స్థానం దక్కించుకున్న గంధి రాకేష్‌కు రూ.3 వేలు అందించారు. బాలికల హైస్కూల్‌లో 571 మార్కులు సాధించిన సాబెల్ల సింధుకు రూ.9వేలు, 549 మార్కులు సాధించిన షేక్ షెహనాజ్‌కు రూ.6వేలు, 526 మార్కులు సాధించిన పాకనాటి అశ్వినికి రూ.3వేలు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, మేకా శేషుబాబు, పరిమి సత్తిపండు, ఎంఎస్ రామారావు, పీపీఎన్ చంద్రరావు, బత్తిన చిన్న, బీవీఆర్ చౌదరి, చిట్రోజు తాతాజీ, మానవత ప్రతినిధి ఏవీ రమణమూర్తి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబీ కమల, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల నేషనల్ హెల్త్ మిషన్ బృందం పరిశీలన


పీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న నేషనల్ హెల్త్ మిషన్ సభ్యులు

కొయ్యలగూడెం: నేషనల్ హెల్త్ మిషన్ బృందంలోని ఐదుగురు సభ్యులు కొయ్యలగూడెం, బయ్యన్నగూడెం పీహెచ్‌సీలను గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో నెలకొన్న సమస్యలు, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు రోగులతో మాట్లాడి వారికి మెరుగైన వసతుల కల్పనకు సూచనలు, సలహాలను అడిగి తెలుసుకున్నారు. కొయ్యలగూడెం పీహెచ్‌సీలో ఎక్స్‌రే ప్లాంట్ యూనిట్ అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా రోగులు మిషన్ సభ్యులతో పేర్కొన్నారు. అదేవిధంగా 108, 104 వాహన సేవలను సకాలంలో వినియోగించుకోలేకపోతున్నామని, పలు సమస్యలను ప్రజలు సభ్యుల వద్ద ప్రస్తావించారు.

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆకస్మిక తనిఖీ


భోజనాన్ని పరిశీలిస్తున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్

చింతలపూడి: ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ గురువారం చింతలపూడి కారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కారాగారంలోని నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, వైద్య సదుపాయాలు తదితర విషయాలు ముద్దాయిల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ అందరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపకారాగార పర్యవేక్షణ అధికారి కృపానందం, జైలు సిబ్బంది, ఏసు పాదం, పీఎల్‌వీ అక్బర్ ఆలీ పాల్గొన్నారు.

రజకులకు చెరువు కేటాయింపు

కొయ్యలగూడెం: రామానుజపురంలో రజకుల కుల వృత్తికి పంచాయతీ తీర్మానం చేస్తూ గురువారం సంఘ పెద్దలకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. రజక సంఘ సమావేశం అధ్యక్షుడు చిలంతరాజుల సర్వేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రజక సంఘ అధ్యక్షుడు చాటపర్తి పోసిబాబు పాల్గొని మాట్లాడారు. 343 జీవో ప్రకారం కనకరాజు మూడెకరాల చెరువు రజకుల వృత్తి చేసుకునేందుకు కేటాయించాల్సిందిగా పంచాయతీకి సమావేశం విన్నవించింది. ఈ నేపథ్యంలో పంచాయతీ అధికారులు అందుకు అనుగుణంగా పాలకవర్గం సభ్యుల చేత తీర్మానం చేయించి పత్రాలు అందజేశారు. రజక సంఘం నాయకులు వడ్లపల్లి మహాలక్ష్మయ్య, చిలంతరాజుల వెంకటరామయ్య, చిలంతరాజుల శ్రీను, వడ్లపల్లి సూర్యారావు, వడ్లపల్లి శ్రీను, వడ్లపల్లి రామకృష్ణ లింగాల వీర్రాజు, చిలంతరాజుల పెద్దరాజు, రామకృష్ణ, చాటపర్తి ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

కొయ్యలగూడెం: దిప్పకాయలపాడు ప్రాథమిక పాఠశాలలో గురువారం ఆర్‌బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.నరేంద్ర కృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం–బాలల సంపూర్ణ ఆరోగ్య రక్షలో విద్యార్థులకు అందుతున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. పిల్లల ఆరోగ్య వివరాలు యాప్‌లో నమోదు విధానాన్ని పరిశీలించారు. జిల్లా మేనేజర్ నరేష్ బొప్పన పాల్గొన్నారు.